TELTEL/2023/87917

# జనం వెలుగు

అనునిత్యం అక్షరసత్యం

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 350 | ఆదివారం 09 - 03 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-

## అసెంబ్లీకి వస్తా...



### కాంగ్రెస్ అంతు చూస్తా:కేసీఆర్

**హైదరాబాద్:–** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి పోయారని మాజీ సీఎం కెసిఆర్ అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రభుత్వ తీరును ఎండగడతానని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తోంది. కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలు ఇప్పుడు తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ దే అధికారం వచ్చే నెల 27న వరంగల్లో లో జరిగే సభలో కాంగ్రెస్ బీజేపీని నిలదీస్తాం అని పేర్కొన్నారు.

## కాంగెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్నారు

### సొంత పార్టీ నేతలపై రాహుల్ సంచలన ఆరోపణలు



**జనం వెలుగు, న్యూ డిల్లి:–** సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గుజరాత్ కాంగ్రెస్ లోని కొందరు నేతలు బీజేపీకి బీటీమ్‌గా పనిచేస్తున్నారని ఆరోపించారు. బీజేపీతో కలిసి పనిచేసే వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు.గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకూ అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే%% కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు. కమలం పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. అలాంటి వారిని బయటకు పంపుతాం. దశాబ్దాలుగా కాంగ్రెస్ అధికారంలో లేని బీజేపీ పాలిత రాష్ట్రంలో పార్టీని ప్రక్షాళన చేయడానికి అవసరమైతే 40 మంది నాయకులను తొలగించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

# రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ పోటీ



**జనం వెలుగు, హైదరాబాద్:–** తెలంగాణలో ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ పోస్టుల్లో రెండు పోస్టుల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ సిద్ధమయినట్లు తెలిసింది. ఎర్రవెల్లిలో నేతలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్లారిటీ ఇచ్చినట్లు తెలిసింది. కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టాలంటే రెండుస్థానాల్లో పోటీ చేయాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. నిజానికి ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానం బీఆర్ఎస్ కు దక్కుతుంది. ఎమ్మెల్యే కోటాకు జరిగే ఎన్నికలు కావడంతో బలాబలాలను పరిశీలిస్తే బీఆర్ఎస్ కు ఉన్న బలాన్ని బట్టి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సులువుగా గెలుచుకుంటుంది. అయితే కాంగ్రెస్ ను రాజకీయంగా ఇబ్బందుల్లో పెట్టేందుకు రెండో స్థానంలో కూడా పోటీ చేయాలని భావిస్తున్నారు.ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేయాలంటే పది మంది ఎమ్మెల్యేల సంతకాలతో ప్రతిపాదించాల్సి ఉంటుంది. అయితే బీఆర్ఎస్ కు అంత బలం ఉండటంతో ఇద్దరి చేత నామినేషన్ వేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. 21 మంది సభ్యులుంటే ఒక స్థానం గెలుచుకునే వీలుంది. బీఆర్ఎస్ కు సాంకేతికంగా ఒక స్థానం మాత్రమే లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు జంప్ కావడంతో పాటు ఇద్దరిని గెలిపించుకునే బలం లేకపోయినా పోటీకి దిగి కాంగ్రెస్ పార్టీని కొంత మేరకు కంట్రోల్ లో పెట్టాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో రెండు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు చెబుతున్నారు. ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉండటంతో అభ్యర్థులు రేపు నామినేషన్లు వేసే అవకాశముంది.. అందులో ఒక స్థానానికి సత్యవతి రాథోడ్ పేరు ఖరారయిందని తెలిసింది. సత్యవతి రాథోడ్ తో పాటు మరో స్థానానికి దాసోజు శ్రావణ్ పేరు కూడా పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. దాసోజు శ్రావణ్ కు గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా అది దక్కకపోవడంతో తనకు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. కానీ కేసీఆర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అయితే బెటరని, బీఆర్ఎస్ గొంతును బలంగా మండలిలో వినిపిస్తారని, సామాజివర్గాల సమీకరణల ప్రకారం కూడా ప్రవీణ్ కుమార్ బెస్ట్ అని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురి పేర్లలో రెండింటిని ఈరోజు, రేపట్లో అధికారికంగా బీఆర్ఎస్ ప్రకటించే అవకాశముంది.

## గర్ల్స్ హాస్టల్ లో స్పై కెమెరాలు



**జనం వెలుగు, హైదరాబాద్:–** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్–కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్‌లోని లక్ష్మీ గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరా ఎగరడం ఇప్పుడు సంచనంగా మారింది. కిష్టారెడ్డి పేటలో మైత్రి విల్లాస్‌లో బండారు మహేశ్వర్ అనే వ్యక్తి లక్ష్మి గర్ల్స్ హాస్టల్ నడుపుతున్నాడు. సమీపంలోని ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినులు ఈ హాస్టల్‌లో నివసిస్తూ చదువుకుంటున్నారు. అయితే శుక్రవారం హాస్టల్‌లో ఓ గదిలో అనుమానాస్పద వస్తువు గుర్తించడం కలకలం రేపింది. అదనపు ఛార్జర్‌లా ఓ వస్తువు కనిపించడంతో విద్యార్థినులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హాస్టల్‌లో ఉండే విద్యార్థినిలు స్పై కెమెరాను గుర్తించి అమీన్ పూర్ పోలీసులకు కంప్లైంట్ చేసారు. సమాచారం తెలుసుకున్న అమీన్ పూర్ పోలీసులు హాస్టల్‌కు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. స్పై కెమెరాలోని పలు చిప్స్‌ను పోలీసులు పరిశీలించారు.విచారణలో కీలక విషయాలు బయటకు వచ్చాయి. ఇంట్లో భార్య, తల్లి గొడవ పడుతున్నారని మహేశ్వరరావు అనే వ్యక్తి మొదట ఇంట్లో స్పై కెమెరా పెట్టాడు. ఆ తర్వాత ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకోవడానికి ఓ కెమెరాను కొన్నాడు. దీని కోసం హాస్టల్ కిచెన్‌లో సీక్రెట్ కెమెరా పెట్టాడు. అక్కడితో ఆగకుండా ఎవరికి తెలియకుండా అమ్మాయిల రూమ్‌లో కెమెరా పెట్టాడు మహేశ్వరరావు. కాగా.. ఓ యువతి కెమెరా చూసి పసిగట్టడంతో ఈ బాగోతం బయటపడింది.ఇదిలా ఉంటే.. హైదరాబాద్ అమీన్‌పూర్‌లోని ఓ గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరాల వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. హాస్టల్‌లోని అమ్మాయిలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. మైత్రి విల్లాస్ 75 లేడీస్ హాస్టల్ లో స్పై కెమెరాలున్నాయని గుర్తించడంతో.. అందులోని మహిళలు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. మరోవైపు పోలీసులు స్పై కెమెరాల్లోని చిప్‌ను పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు 3 స్పై కెమెరాలు, చిప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అమీన్‌పూర్ స్టేషన్‌లో నిందితుడ్ని విచారణ చేస్తున్నారు. అయితే గతంలో కూడా ఇలాంటి సీక్రెట్ కెమరాలు పెట్టాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్ని కోణాల్లో ఎంక్వయిరీ చేపట్టిన పోలీసులు.. నిజా నిజాలు తేల్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎస్ఎల్బీసీ ఘటన..

### సహాయక చర్యలు వేగవంతం

### అత్యుత్తమ సాంకేతికత వినిమోగం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**జనం వెలుగు, దోమల పెంట:–** ఎస్.ఎల్.బి.సి.లో జరిగిన ప్రమాద సంఘటన ఒక జాతీయ విపత్తు అని సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి, సహాయక చర్యలలో ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకుంటు న్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శనివారం ఉదయం అచ్చంపేట శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దోమల పెంట ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ను సందర్శించి వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు ఇప్పటి వరకు జరిగిన పురోభివృద్ధి పై రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షణ చేస్తున్న రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్మీ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు. ఎన్.జి.ఆర్.ఐ., జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో చర్చించి సహాయక చర్యలు వేగంగా జరగకపోవడానికి గల కారణాలు, అడ్డంకులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వివరిస్తూ సహాయక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ వేగంగా సహాయక చర్యలు కొనసాగుతాయని, సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టి.బి.యం యొక్క దృఢమైన లోహ శకలాలు రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

## దర్మోరాలో శ్రీ వెంకటేశ్వర స్వామి పూజలో పాల్గొన్న ఎంఎల్ఏ



**జనం వెలుగు, బాల్కొండ:–** బాల్కొండ నియోజక వర్గంలోని మోర్తాడ్ మండలంలోని దర్మోరాలో గల శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం, యజ్ఞపూజలో శనివారం మాజి మంత్రి బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నాడు.

## ఎంపిని కలిసిన మామిడిపల్లి రైతులు



**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ రైల్వే లైన్ వలన తమ వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలకు రోడ్డు సౌకర్యం కోల్పోయామని కోటపాటి నరసింహనాయుడు ఆధ్వర్యంలో శనివారం మామిడి పల్లి రైతులు నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న కల్వర్టు నుండి అప్రోచ్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి అండర్ బ్రిడ్జ్ రోడ్డు నిర్మించాలని మరొక్కసారి రైతులు వేడుకున్నారు. అదేవిధంగా జ్ఞానజ్యోతి స్కూల్ సమీపము నుండి నూతనంగా నామకరణం చేసిన అరవింద్ నగర్ కాలనీకి లెవెల్ క్రాసింగ్ ను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. వెంటనే స్పందించిన ఎంపి అరవింద్ కల్వర్టు నుండి రోడ్డు నిర్మాణం కొరకు అంచనాలు తయ్యారు చెయ్యాలని తన సంబందిత అధికారులను ఆదేశించాడు. లెవెల్ క్రాసింగ్ కొరకు ప్రయత్నిస్తానని ఎంపి రైతులకు హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కోటపాటి నరసింహ నాయుడు, పాఠక్ నర్సారెడ్డి, తూర్పు చిన్న రాజన్న, దొనకంటి సాయిరెడ్డి, లక్కారం పోశెట్టి,మల్యాల పోశెట్టి, వెలమల మల్లయ్య, ముత్యాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహిపాల్



**జనంవెలుగు, నందిపేట్:–** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిపేట్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో ఏఎన్ఎమ్, ఆశ వర్కర్లకు ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ప్రతి రంగంలో పెద్దపీట వేస్తున్నారని, అందరూ కలిసి మహిళా అభివృద్ధికి సహకరించాలన్నారు. మహిళల సేవలను గుర్తించి, వారి హక్కులను కాపాడే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మాయి శ్రీను, ఇసుబ్, జమీల్, ఎర్రం లింగం, హైమద్, మాన్పుర్ భూమేష్, కాంతం చిన్నయ్య, ఎడ్డిగారి నిఖిల్, కదిర్, దేవేందర్, మన్నె సాగర్, రఫీక్, మేరా శ్రీను, కిరణ్, తిమ్మల శివ, సాయి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును జనగణనతో ముడిపెట్టిన కేంద్రం

### బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత



**జనం వెలుగు, ఆర్మూర్:–** జనగణనతో కేంద్రం ముడిపెట్టకుండ మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం అమలు చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని ఆమె ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్లు అమలు కానందు వలననే మహారాష్ట్ర, డిల్లీ, హర్యానా తథితర రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల వలన మహిళలు తీవ్రంగా నష్టపోయారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో మహిళలకు సమ న్యాయం జరగాలంటే చట్ట సభలలో మహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే అమలు చేయాలని ఆమె అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మహిళలను కోటీశ్వ రులను ఎలా చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. త్వరగా జనగణనను చేస్తే రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో గల మహిళలకు కలిగే రిజర్వేషన్ల వలనన ఎంఎల్ ఏలుగా ఎదుగుతారని ఆమె అన్నారు. ప్రతి మహిళకు 2500 రుపాయలను ఇస్తామని ఇచ్చిన హామీని అమలు కోసం, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం అమలు కోసం కాంగ్రెసు ప్రభుత్వాన్ని వెంటాడుతామని ఆమె తెలిపారు. ఆర్టీసి బస్సులను మహిళా సంఘాల ద్వారా అద్దెకు తీసు కుని నడిపిస్తామని కాంగ్రెసు ప్రభుత్వం చెబుతోందని కిరాయిలు సకాలంలో చెల్లిస్తారా లేదా అని స్పష్టత ఇవ్వాలని ఆమె అన్నారు. భారత దేశంలో గల మహిళలు కేవలం 17 శాతం మాత్రమే మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారని, అదే అమెరిక లో 40 శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారని, దేశంలో 50 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తే దేశ జిడిపికి మనం 5 లక్షల కోట్ల రూపాయల ఆదాయం ఇవ్వగలుగుతామని ఆమె ఆశా బావం వ్యక్తం చేశారు.